VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 316, పేజీలు - 08
శుక్రవారం, మార్చి 1, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam, Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,,
CHATRINAKA

# రేవంత్ ఆపరేషన్ గ్రేటర్

## - పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితం ఇస్తుందా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగు లోక్‌సభ స్థానాలను దక్కించుకునే పొలిటికల్ పార్టీలు దృష్టిసారించాయి. ఇందులో ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాలను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే గత వారం రోజులుగా ఇతర పార్టీల నుంచి నేతలను చాప కింద నీరులా సైలెంట్‌గా కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. గ్రేటర్‌లోని బీఆర్ఎస్ కీలక లీడర్లను ఒక్కొక్కరిగా కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు.

### పార్టీలో తన స్థానాల్ని బలపర్చుకోవాలంటే సీట్లు గెలవాల్సిన అనివార్య స్థితి రేవంత్‌ది

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ బలంగా ఉందని చెప్పాలి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 39 స్థానాలు గెలిస్తే అందులో 16 స్థానాలు గ్రేటర్ హైదరాబాద్‌లోనివే ఉన్నాయి. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 అసెంబ్లీ స్థానాల్లో ఏ ఒక్కటీ గెలవకపోవడం కొసమెరుపు. దీంతో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకుని కాంగ్రెస్ గ్రేటర్‌పై పట్టు సాధించుకోవాలని చూస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, చేవెళ్ల లోక్‌సభ స్థానంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకే వస్తాయి.

### సునీల్ కనుగోలు వ్యూహాలతో స్పెషల్ ఆపరేషన్

నాలుగు లోక్‌సభ స్థానాలపై రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు టీపీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక నివేదిక సమర్పించినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ నివేదికపై రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షితో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడునాలుగు దఫాలుగా చర్చలు జరిపి పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ఎన్నికల వ్యూహంలో భాగంగానే జీహెచ్ఎంసీ మాజీ మేయర్లు, బీఆర్ఎస్ నేతలు తీగల కృష్ణారెడ్డి, బొంతు రామ్మోహన్, తీగల అనితారెడ్డిలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన మరో బీఆర్ఎస్ మహిళా

6లో ▶

# కోటి ఇళ్లకు ఫ్రీ కరెంట్

## - నెలకు 300 యూనిట్ల కరెంట్ ఫ్రీ

## - రూ.75 వేల కోట్లతో కేంద్రం ఆమోదం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో భాగంగా అర్హులైన వారికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఈ పథకం కింద దేశంలోని కోటి కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. ఈ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించి రూ.75 వేల కోట్లతో కేబినెట్ తాజాగా ఆమోదం కల్పించింది. ఈ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే కుటుంబాలకు రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందించనుంది. దేశంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్యులపై కరెంట్ ఛార్జీల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రధానమంత్రి సూర్య ఘర్

6లో ▶

# ఏపీ కాంగ్రెస్ టిక్కెట్లకు ఫుల్ డిమాండ్

## కిటకిటలాడుతున్న బెజవాడ ఆంధ్రరత్న భవన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమయం దగ్గర పడటంతో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టాయి. వైసీపీ అధినేత జగన్ ఎనిమిది జాబితాలు విడుదల చేయగా టీడీపీ, జనసేన కూటమి ఒక్క జాబితాలోనే 99 మంది అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సారి గేమ్ ఛేంజర్ గా ఉంటామని గట్టి నమ్మకంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల కసరత్తును ప్రారంభించింది. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. గతంలోనే అభ్యర్థిత్వం కావాలనుకునేవారి దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. అలా ఆసక్తి చూపిన వారితో షర్మిల ముఖాముఖి మాట్లాడుతున్నారు. బలమైన అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు.

### కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ద్వితీయ శ్రేణి నేతల ఆసక్తి

కాంగ్రెస్‌లో ప్రజాబలం ఉన్న నేతలు చాలా మంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. దీంతో ప్రముఖ నేతలు ఎవరూ నియోజకవర్గాల్లో లేరు. కానీ కాంగ్రెస్ పార్టీనే అంటి పెట్టుకుని ఉన్న అనేక మంది ద్వితీయ శ్రేణి నేతలు షర్మిల నేతృత్వంలో ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని అనుకుంటున్నారు. అందుకే గతంలో దరఖాస్తులు ఆహ్వానించినప్పుడు పెద్ద ఎత్తున అప్లికేషన్లు ఇచ్చారు. తాము చేసిన ప్రజాసేవతో పాటు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవల గురించి పూర్తి స్థాయిలో వివరిస్తున్నారు. షర్మిల అందరితోనూ ఓపికగా మాట్లాడి వీలైనంత బలమైన నేతల్ని ఖరారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

### కిటకిటలాడుతున్న ఆంధ్ర రత్న భవన్

ఏపీ కాంగ్రెస్ కార్యాలయం అయిన విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ గతంలో నిర్మానుష్యంగా ఉండేది. షర్మిల బాధ్యతలు



చేపట్టిన తర్వాత కార్యకర్తల సందడి కనిపిస్తోంది. ప్రతీ రోజూ ఆంధ్రరత్న భవన్‌లో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. ఈ సారి అంతో ఇంతో బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని షర్మిల

6లో ▶

# సెల్ఫ్ మర్డర్ ప్లాన్

## - అడ్డంగా బుక్కైన బీజేపీ లీడర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీకి చెందిన ఓ నేత తనపై తానే హత్యాయత్నం చేయించుకొని అడ్డంగా దొరికిపోయారు. పోలీసులు ఈ విషయాన్ని గుర్తించి మీడియాకు మొత్తం వివరాలు తెలిపారు. హైదరాబాద్ లో బీజేపీ నేత భాస్కర్ గౌడ్ తన మీద

6లో ▶

# 'మెగా డీఎస్సీ' నోటిఫికేషన్ విడుదల

## - 11062 పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీల భర్తీకి సంబంధించి 'మెగా డీఎస్సీ-2024' నోటిఫికేషన్ ఫిబ్రవరి 29న వెలువడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీనిద్వారా మొత్తం 11,062 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి.

6లో ▶

# నువ్వో నేనో.. డైరెక్ట్‌గా తేల్చుకుందాం రా

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల తూటాలు పేలటమే కాదు సవాళ్లు ప్రతిసవాళ్ల పర్వం కూడా మంచి రంజు మీదుంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు బండి సంజయ్ మధ్య సవాళ్లు నడుస్తుండగా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య కూడా మాటల యుద్ధం నడుస్తోంది. కాగా మొన్న అచ్చంపేటలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై చేవెళ్ల సభలో ఘాటుగా స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ క్రమంలోనే దమ్ముంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటయినా గెలిచి చూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ కూడా విసిరారు. కాగా రేవంత్ చేసిన ఛాలెంజ్‌పై స్పందించిన కేటీఆర్ ఆయనకు ప్రతి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడిన కేటీఆర్ "సేఫ్ గేమ్ వద్దు డైరెక్టుగా ఫైట్ చేద్దాం నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. నువ్వూ సీఎం పదవికి రాజీనామా చేసి రా. నవ్వో నేనే తేల్చుకుందాం. ఎక్కడో ఎందుకు నీ

6లో ▶

# హస్తినకు చంద్రబాబు, పవన్ కల్యాణ్



## - పొత్తులపై అధికారిక ప్రకటన.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించడం తరువాయి అని రాజకీయ పరిణామాలను బట్టి చూస్తుంటే అర్థమవుతుంది. ఆ మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై కూడా చర్చలు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. మార్చి 2వ తేదీన పొత్తులపై అధికారికంగా ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతకంటే ముందు నేడు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హస్తిన పర్యటనకు వెళ్లేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఇరువురు ఉండనున్నారు. బీజేపీ అధినాయకత్వంతో పొత్తులపై చర్చించనున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చంద్రబాబు, పవన్ భేటీ కానున్నారు. పొత్తు,

6లో ▶

# మేడారం జాతర హుండీ లెక్కింపు ప్రారంభం

## - అంబేడ్కర్ ఫోటోతో కరెన్సీ నోట్లు, అవాక్కైన అధికారులు

**ములుగు (ప్రశ్న న్యూస్)** గిరిజన కుంభమేళా మేడారం మహా జాతర హుండీల లెక్కింపును అధికారులు గురువారం ప్రారంభించారు. పటిష్ట భద్రత మధ్య హనుమకొండ కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో దేవాదాయ సిబ్బంది, రెవెన్యూ, పోలీసులు, మేడారం పూజారుల సమక్షంలో హుండీ ఆదాయం కౌంటింగ్ చేపట్టారు. ఈ క్రమంలో తొలి రోజే హుండీలో నకిలీ కరెన్సీ నోట్ల కలకలం రేగింది. మొదట ఓపెన్ చేసిన హుండీలో అంబేద్కర్ ఫోటోతో ముద్రించిన నకిలీ కరెన్సీని

6లో ▶



# ఏపీలో వాలంటీర్లకు శుభవార్త

## - అకౌంట్‌లో డబ్బులు జమ




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్లకు శుభవార్త చెప్పింది. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అవార్డుల పంపిణీ పూర్తి చేసింది. 10 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించారు అయితే ఈ అవార్డులకు ఎంపిక చేసిన వారికి డబ్బులు అకౌంట్‌లలో జమ చేయలేదని విమర్శలు వచ్చాయి. దీంతో ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది ఎంపిక చేసిన వాలంటీర్ల ఖాతాల్లో సేవా వజ్ర కింద రూ.45 వేలు, సేవా మిత్ర కింద రూ.30 వేలు, సేవా రత్న కింద రూ.15 వేల నగదు బహుమతులను జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అకౌంట్‌లలో డబ్బులు పడ్డాయో లేదో ఈ లింక్ క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. జగన్ సర్కార్ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న సేవా వజ్ర అవార్డుల ప్రదానం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ పురస్కారాల

6లో ▶

## పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కన్నూరి రాజు



మంథని (ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లా ఆర్కె గార్డెన్ ఫంక్షన్ లో సమావేశంనకు ముఖ్యధితులుగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజేశం గారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ వేయడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు గా కల్లేపల్లి కుమార్, కన్నూరి రాజు. మహిళా విభాగం అధ్యక్షురాలు పోలు దాసరి రజిత , వర్కింగ్ అధ్యక్షలు మంథని రఘువీర ప్రసాద్, వర్కింగ్ ఉపాధ్యక్షులు సబ్బు సతీష్, మహిళా ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి శ్రీదేవి,%ు%. రజిత, ప్రధాన కార్యదర్శి వోడ్నాల లత గార్లను నియమించడం జరిగింది.ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యక్రమాలను గురించి జాతీయ రాష్ట్ర నాయకుల ఆదేశానుసారం జర్నలిస్టుల యొక్క సంక్షేమాన్ని గూర్చి ప్రభుత్వము నుండి వారికి రావలసిన అర్హులైన చిన్న పెద్ద అనే తారతమ్యం లేని పత్రికల మీడియా యూట్యూబ్ ఈ పేపర్ సోషల్ మీడియా ద్వారా సమాజ హితం కోసం పనిచేస్తున్న అందరూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ని ఇండ్ల స్థలాలని లేదా డబుల్ బెడ్ రూమ్ లని అందించాలని ప్రతి జిల్లాలో కలెక్టర్ డి పి ఆర్ ఓ నిర్వహించు అక్రిడేషన్ కమిటీలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మెంబర్లను సెలక్షన్ కమిటీ లో ఉంచాలని ఇతర సంఘాలతో పాటు డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ను ప్రభుత్వం ప్రెస్ అకాడమీలో భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇంజం సాంబశివరావు సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలోడెమోక్రటి కు జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సబితం లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి ప్రెస్ మిత్రుని కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని వారికి ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి వారికి సహాయక సహకారాలు అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 76 మంది ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

# అసలేం జరిగింది..ఆ డబ్బులు ఏమైనట్లు

**- కుదుటపడుతున్న ఆలయంలో మరోసారి కుదుపులు - పాతుకుపోయిన వారి పనేనా**

**- ఇలాగైతే భక్తుల మనోభావాలు దెబ్బ తినవా - తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తుల డిమాండ్**

భద్రాచలం. (ప్రశ్న న్యూస్) భారతదేశంలో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనేక మంది భక్తులు రాముల వారి సన్నిధిలో నిర్మిస్తున్న సత్రాల నిర్మాణం కోసం ధన, వస్తు రూపంలో విరాళాలు ఇస్తుంటారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం పక్కనే గల జానకి సదనం నిర్మాణం కోసం పనులు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో కొంతమంది దాతలు నుండి విరాళాలు సేకరించడం జరిగింది. హైదరాబాద్ పట్టణానికి చెందిన ఓ మహిళ ఆలయం లో పనిచేసే ప్రముఖ ఉద్యోగస్తులకు వసతు గదుల నిర్మాణం నిమిత్తం నాలుగైదు విడతలుగా సుమారు 18 లక్షల రూపాయలు ఆలయ కార్యాలయ సిబ్బందికి చెల్లించినట్లు తెలిసింది. ఆలయ కార్యాలయ సిబ్బంది తన ఇంటికి వచ్చి పలుమార్లు డబ్బు రూపంలో, చెక్కు రూపంలో తీసుకువెళ్లారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పేరు మీద నిర్మిస్తానన్న సత్రంను ఎందుకు నిర్మించడం లేదని, వారు నిర్మాణానికి ఇచ్చిన సుమారు 18 లక్షలు రూపాయలకు సంబంధించి రసీదులను ఇవ్వడంలో కాలయాపన చేస్తుండడంతో అనుమానం వచ్చిన దాత సి ఆర్ ఓ కార్యాలయం వద్దకు వచ్చి ఉద్యోగులతో వాగ్వివాదానికి దిగారు. సమాచారం ఇవ్వకపోవడం, రసీదులు ఇవ్వకపోతే ఆలయ కార్యనిర్వాహణాధికారికి ఫిర్యాదు చేస్తామని తెలపడంతో కొంతమంది ఆలయ ఉద్యోగులు కలుగజేసుకుని వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. గత మూడు ఏళ్ల క్రితం తీసుకున్న సుమారు 18 లక్షల రూపాయలను ఆలయ సత్రం గదుల నిర్మాణానికి కేటాయించలేదని వారే వ్యక్తిగతంగా వాడుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ కార్యనిర్వాహణాధికారికి ఫోన్ ద్వారా సమాచారాన్ని తెలియపరచగా ఆ సమయంలో నేను లేనని, ఒకవేళ నిజంగా డబ్బులు చెల్లించి ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారని తెలిసింది. దాతల ద్వారా తీసుకున్న సుమారు 18 లక్షల రూపాయలను తిరిగి చెల్లిస్తామని హామీతో దాతలు శాంతించారని తెలుస్తోంది. ఆలయానికి భక్తులు, దాతలు విరాళంగా ఇచ్చిన కానుకలను ఈ విధంగా ఆలయ సిబ్బంది దుర్వినియోగం చేయడంతో పెద్ద దుమారం చెలరేగింది. దేవునికి భక్తితో సమర్పించిన కానుకలను దుర్వినియోగం చేయడం చూస్తుంటే ఇటువంటి సంఘటనలు ఇంకెన్ని జరిగాయో అనే అనుమానం కలుగుతుందని భక్తులు ఆందోళన చెందుతున్నారు.

### ఆలయ కార్య నిర్వహణ అధికారి వివరణ..



హైదరాబాద్ కు చెందిన ఓ భక్తురాలు సి ఆర్ ఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సత్రం నిర్మాణం కోసం ఆలయంలో పనిచేస్తున్న సిబ్బందికి గత మూడు సంవత్సరాల క్రితం 18 లక్షల రూపాయల నగదును ఇచ్చారని అంటున్నారని, అదే నిజమైతే భక్తులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎల్ రమాదేవి తెలిపారు.

## ఎఫ్.సి.ఐ కు బియ్యం అప్పగించని రైస్ మిల్లులు పై కొరడా

**వెంకటసాయి ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు**



మంథని( ప్రశ్న న్యూస్ ) భారతఆహార సంస్థకు బియ్యం అప్పగించని రైస్ మిల్లుల పట్ల జిల్లా అధికార యంత్రాంగం కొరడా ఝులిపించింది. సీఎంఆర్ రైస్ డెలివరీ పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్



మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామంలో ఉన్న వెంకట సాయి ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులపై ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రభుత్వానికి నష్టం కలిగించారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ అందించిన ఫిర్యాదు మేరకు వెంకట సాయి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ లు బోడ సంపత్ రెడ్డి, సి.హెచ్. అశోక్ కుమార్, పార్ట్నర్లు బోడ సరోజన, సి.హెచ్. స్వర్ణలత లపై, అలాగే మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల మేనేజింగ్ పార్టనర్ బి.ప్రకాష్ రావు, పార్ట్నర్లు బి .వరప్రసాదరావు, ఎం.సుమన్ కుమార్ లపై పోలీసులు ఐపిసి సెక్షన్ 406, 409, 420 ల కింద కేసు బుక్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ 2022-23 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి భారత ఆహార సంస్థకు మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామంలో ఉన్న వెంకట సాయి ఇండస్ట్రీస్ 8 కోట్ల 50 లక్షల 88 వేల 152 రూపాయల విలువ గల 27 వేల 876.05 క్వింటాళ్ల సిఎంఆర్ రైస్, మారుతి ఇండస్ట్రీస్ 21 కోట్ల 64 లక్షల 5 వేల 173 రూపాయల విలువ గల 70 వేల 893.56 క్వింటాళ్ల సిఎంఆర్ రైస్ మోసపూరిత ఉద్దేశంతో డెలివరీ చేయకుండా ప్రభుత్వాన్ని మోసం చేశారని తెలిపారు. మోసపూరిత ఉద్దేశంతో ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నిందితుల ఆస్తులు జప్తు చేసి వేలం వేసి ప్రభుత్వ నష్టాన్ని భర్తీ చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.

## సర్పంచుపై కత్తులతో దాడి

**ఖమ్మం** ఖమ్మం జిల్లా కొనిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు పై కత్తులతో దాడి అర్ధరాత్రి జరిగిన సంఘటనతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.దాడిలో గాయపడ్డ సర్పంచును ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కి తరలించారు.నిందితులు ముగ్గురు వ్యక్తులు కలిసి పక్కా ప్రణాళిక ప్రకారం దాడి చేశారని భావిస్తున్నారు. గ్రామానికి చెందిన సవ్వల్లా కృష్ణ అతని ఇద్దరు కుమారులు కలిసి కత్తులతో పాల్పడ్డారనీ చెబుతున్నారు.అన్నదమ్ముల ఆస్తి వాటాల పంపకంలో తమకు న్యాయం చేయలేదని కక్షతో దాడికి పాల్పడ్డారనీ తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన సూరంపల్లి రామారావును ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా 144 సెక్షన్ అమలుకు తీసుకు వచ్చారు.

## మేడారం హుండీ లెక్కింపు ప్రారంభం

**ములుగు** గురువారం నాడు మేడారం హుండీల లెక్కింపు ప్రారంభమయింది. లెక్కింపు కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. హనుమకొండ లోని టీటీడీ కళ్యాణ మండపంలో లెక్కింపు జరుగుతోంది. పదిరోజుల పాటు లెక్కింపు కొనసాగనుంది. పటిష్టమైన భద్రత మధ్య లెక్కింపు ప్రక్రియ కొనసాగునుంది. లెక్కింపు కేంద్రం లోపల-బయట సీసీ కెమెరాలు,భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ వుంటుంది. మొత్తం 512 హుండీలను లెక్కించనున్నారు. లెక్కించిన నగదును బ్యాంకులో ఏ రోజుకారోజు జమ చేస్తారు. ఈసారి మేడారం జాతర ఆదాయం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు

## టిప్పర్ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్** తారామతి బారదారి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక టిప్పర్ టు వీలర్ పైకి దూసుకెళ్ళింది. దాంతో టూవీలర్ పై ప్రయాణం చేస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారి పరిస్థితి విషమం గా మారింది. గాయపడ్డ వారిలో మహిళా గర్భవతి. హాస్పిటల్ కి తరలించిన స్థానికులు మిస్ క్యారీ అయినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపాలో చేరుతున్నా మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి

**కడప** నేను మీ అనుమతితో వైసిపి లో చేరడానికి సిద్ధమైయ్యాను. నాలుగేళ్ళుగా రాజకీయాలకు దూరంగా ఉన్నాను. మళ్ళీ రాజకీయాలలోకి రావాలని నా వర్గం కోరుకుంటుందని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డిఅన్నారు.తన వర్గీయుల ఆత్మీయ సమావేశంలో సతీష్ రెడ్డి మాట్లాడారు. నేను రాజకీయాలలోకి వచ్చిన దగ్గరనుంచి 2020 వరకు టిడిపి కి ఎనలేని కృషి చేశా. టిడిపి నా కుటుంబం అనుకున్నా.. కాని నాలుగేళ్ళ రాజకీయాలకు దూరంగా ఉన్న నన్ను పట్టించుకోలేదు. నేను నమ్మిన నాయకుడు , ఆయన కుమారుడు నన్ను కొందరితో లాలూచి పడ్డానని అవమానించారు.

ప్రాణమైనా ఇవ్వడానికి సిద్ధపడ్డ నన్ను వైయస్ కుటుంబంతో లాలూచి పడ్డానని అన్నారు. ఇంత అవమానించిన తరువాత ఆపార్టీలో ఉండటం సరికాదనే ఆరోజు రాజీమామా చేశాను. నాకోసం నాతో టిడిపిలో కలిసి తిరిగిన పెద్ద నేతలు చంద్రబాబును అడిగినా ఆయన పట్టించుకోలేదు. కాని నాలుగురోజుల నుంచి పరిస్దితులు మారాయి.సియం జగన్ తనవారిని నావద్దకు పంపంచి నన్ను ఆహ్వానించడం ఎంతో ఆనందంగా అనిపించింది. నేను ఎవరితో పోరాడానో వారు నాకు స్నేహ హస్తం ఇచ్చారు. నేను ఎరికోసమైతే ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధపడ్డానో ఆయన నన్ను పట్టించుకోలేదు. సియం తన వారిని పంపిన తరువాత టిడిపి వారు వచ్చారు. నాలుగేళ్ళుగా నేను టిడిపి వారికి కనబడలేదు.

## రుషికొండ భవనాలను ప్రారంభించిన మంత్రి రోజా

**విశాఖ** రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రి రోజా వైవి సుబ్బరెడ్డి ప్రారంభించారు. దాదాపు రూ.450 కోట్లుతో నిర్మించిన 4 బ్లాకులు వేంగి,కలింగ,గజపతి,విజయనగర భవనాలు ప్రారంభించారు. పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా చేతులమీదుగా కార్యక్రమాలు జరిగాయి. అధికారులు, పార్టీ నాయకులకు మాత్రమే ఆహ్వానాలు అందాయి. కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

## సాయికృష్ణ కాలనీ పార్కును కాపాడండి

**- కార్పొరేటర్ చిట్ల దివాకర్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ సాయికృష్ణ కాలనీలో గల ప్రభుత్వ పార్కును కాపాడాలని గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కార్పొరేటర్ చిట్ల దివాకర్ కాలనీవాసులతో కలిసి కోరారు. సాయి కృష్ణ కాలనీలో గల పార్కును కబ్జా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, గత 4 సంవత్సరాలుగా లక్షల రూపాయలు ఖర్చుచేస్తూ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్కును కాపాడుకుంటున్నామని, పార్క్ ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లకుండా అడ్డుకుంటామని, పార్కును కాపాడాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి విషయాలలో పార్టీలకతీతంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి, కాలనీ వాసులు ఉన్నారు. అనంతరం సాయికృష్ణ కాలనీ పార్క్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు.


## FORM IV

Statement about ownership and other particulars about newspaper Prajaprashna to be published in the first issue every year after the last day of February.

1. Place of publication : Hyderabad
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : Gouti Bala Sai Tilak
   Nationality : Indian
   Address : H.No : 12-1-509, Flat No : A- 404, Sree Keerthi Towers, Lalapet, Secunderabad - 500017.
4. Publisher's Name : Gouti Bala Sai Tilak
   Nationality : Indian
   Address : H.No : 12-1-509, Flat No : A- 404, Sree Keerthi Towers, Lalapet, Secunderabad - 500017.
5. Editor's Name : Vempati Vijaya Kumar
   Nationality : Indian
   Address : HIG : 114/ 2, BharathNagar Colony, Opp Metro Station - 500018
6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. Gouti Bala Sai Tilak H. No : 12-1-509, Flat No : A - 404, Sree Keerthi Towers, Lalapet, Secunderabad - 500017.

I, Gouti Bala Sai Tilak , hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Signature of Publisher

Date : 01-03-2024

# సంపాదకీయం

## పెద్దలసభ ఎన్నికలలో ట్విస్టులు

దేశాన్ని పదేళ్లుగా బీజేపీ పాలిస్తోంది. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం ఉన్నా 2014, 2019 ఎన్నికల తర్వాత మిత్ర పక్షాలతో కలిసి ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. ఎన్నికల్లో ఆయా పార్టీల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కానీ.. ఇది ఫక్తు.. ఒత్తిళ్లు, స్వలాభాలు, బుజ్జగింపులతో నిండిపోవడంతో పెద్దల సభ ఎన్నికలపై పెద్ద మచ్చే వేసేసింది. తాజాగా రాజ్యసభకు ఏకగ్రీవాలు కాని మూడు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించింది దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. అయినప్పటికీ రాజ్యసభలో ఇప్పటికీ పూర్తి స్థాయి బలం లేదు. ఏదైనా చట్టం ఆమోదం పొందాలంటే బీజేపీ, ఎన్డీఏ పార్టీలే కాకుండా ఎన్డీఏ కూటమి బయటి పార్టీ సభ్యులు కూడా మద్దతు తెలిపితేనే జరుగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ భారీగా రాజ్యసభ స్థానాలు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాజ్యసభలో ఏ పార్టీకి ఎంత మద్దతు ఉంది.క్రాస్ ఓటింగ్, ఇండిపెండెంట్‌ల మద్దతు, ఆయా రాష్ట్రాల్లో సంచలన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మంగళవారం 3 రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. అయితే మొత్తం ఖాళీ కానున్న 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. 41 సీట్లు ఏకగ్రీవం కాగా.. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 15 స్థానాలకు ఎన్నికలు త్తరప్రదేశ్. ఇక్కడ అత్యధికంగా 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. పోరు హోరాహోరీగానే ఉంటుందని అంచనా వేసినట్టే అలానే జరిగింది. కానీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. బీజేపీ కి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ వేయడంతో ఇక్కడ అంచనా తప్పిపోయింది. దీంతో బీజేపీకి ఎమ్మెల్యేల సంఖ్యాపరంగా దక్కాల్సిన స్థానాలకంటే.. కూడా ఒకటి ఎక్కువగా కలిసివచ్చింది. ఇక్కడి మొత్తం 10 స్థానాల్లో బీజేపీ ఎనిమిది(8) స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. ప్రధాన ప్రతిపక్షం సమాజ్ వాదీ పార్టీ మూడు స్థానాలు గెలుచుకునే అవకాశం ఉన్నప్పటికీ.. బీజేపీ ప్రలోభాలు పెట్టిందనే వాదన వినిపించింది. దీనికి తగ్గట్టుగానే.. ఇక్కడ ఎస్పీ కేవలం రెండు స్థానాల విజయంతో సరిపెట్టుకుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ మరో స్థానం దక్కించుకుంది. మొత్తంగా బీజేపీదే పైచేయిగా సాగింది. తమ బలానికి మించి బీజేపీ మరోఅభ్యర్థిని నిలబెట్టడం గమనార్హం. అంతేకాదు.. క్రాస్ ఓటింగును ప్రోత్సహించడం ద్వారా తన బలానికి మించి మరో స్థానాన్ని కమల నాథులు రాబట్టారు. ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని ఊహించని సీట్లను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ వ్యూహానికి అడ్డుకట్ట వేయలేక పోయింది. దీంతో బీజేపీ ఒక సీటును ఇక్కడ కైవసం చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను దక్కించుకోగా, నాలుగో స్థానం కోసం బరిలోకి దిగిన బీజేపీ-జేడీఎస్ ఉమ్మడి అభ్యర్థి ఓటమిపాలయ్యారు. మొత్తంగా చూస్తే.. నాలుగు స్థానాలు దక్కించుకునే అవకాశాన్ని ఇక్కడ కాంగ్రెస్ వదులుకున్నట్టు అయింది. ఉత్తరాదికి-ఈశాన్యానికి అటు ఇటు ఉండే హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక్క రాజ్యసభ స్థానానికి ఎన్నిక జరిగినా.. తీవ్ర ఉత్కంఠ మాత్రం కొనసాగింది. వాస్తవానికి ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఉంది. అయినప్పటికీ.. రాజ్యసభ ఎన్నికలపై పట్టు కోల్పోయిందనే వాదన వినిపిస్తోంది. అసెంబ్లీ బలాబలాలను చూస్తే.. కాంగ్రెస్‌కు 45 మంది, బీజేపీకి 25 మంది ఎమ్మెల్యేలు, మరో ముగ్గురు ఇండిపెండెంట్లు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగి ఉంటే.. ఫలితం అనుకూలంగా వచ్చేది. కానీ, ముందు నుంచి అతిధీమా వ్యక్తం చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ ఓడిపోయారు. బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ కు, ఆయనకు సమానంగా చెరో 34 ఓట్లు వచ్చాయి. దీంతో డ్రా తీయగా విజయం మహాజన్ ను వరించింది. కాంగ్రెస్ ఎమ్మెల్మేలు ముగ్గురు బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేశారు. దీంతో తన సొంత రాష్ట్రంలో కాంగ్రెస్ పట్టు నిలుపుకోలేక పోయింది. అయితే ఏకగ్రీవం అయిన 41 స్థానాల్లో 30 సీట్లను బీజేపీ గెలుచుకుంది. ఇక 15 స్థానాల్లో బీజేపీ 10, కాంగ్రెస్ 3, సమాజ్‌వాదీ పార్టీ 2 సీట్లు సాధించాయి. ఇక హిమాచల్ ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్, ఎస్పీ ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతుగా క్రాస్ ఓటింగ్ వేశారు. ఇక కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బీజేపీ నేతలు ఓటు వేయడం సంచలనంగా మారింది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికలు ఏకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్నే కూల్చే స్థాయికి చేరుకున్నాయి.రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 240. మెజారిటీ దక్కించుకోవాలంటే 121 మంది సభ్యులు అవసరం. ప్రస్తుతం రాజ్యసభలో బలాబలాలను చూస్తే 97 మంది సభ్యులు బీజేపీకి ఉన్నారు. ఇక ఎన్డీఏ పార్టీలతో కలిపి 117 ఎంపీల సంఖ్యా బలం ఉంది. పెద్దల సభలో మెజారిటీ 121 మంది సభ్యులు అవసరం కాగా ఎన్డీఏకు 117 మంది ఉండగా.. మెజారిటీకి నలుగురు సభ్యులు మాత్రమే తక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే రాజ్యసభలోనే అతిపెద్ద పార్టీగా నిలిచింది. ఇక కాంగ్రెస్ పార్టీకి 29, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి 13 మంది, డీఎంకే 10, ఆమ్ ఆద్మీ పార్టీలకు 10 మంది, బీజేడీ 9, వైఎస్ఆర్సీపీ 9, బీఆర్ఎస్ 7, ఆర్జేడీ 6, సీపీఎం 5, ఏఐడీఎంకే 1, జేడీయూకు ఒక చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.

ఎన్నికలు జరిగిన 56 సీట్లలో 41 ఏకగ్రీవం కాగా.. 15 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 56 రాజ్యసభ స్థానాల్లో బీజేపీ 30 స్థానాలను దక్కించుకుంది. అయితే ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో భాగంగా.. కర్ణాటకలో నాలుగు స్థానాల్లో మూడింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. ఒక స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది.

అటు.. ఉత్తర్‌ప్రదేశ్‌లో మొత్తం 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా 8 సీట్లను బీజేపీ గెలుచుకోగా.. రెండింటిని సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకుంది. నిజానికి ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీలో బీజేపీకి సొంతంగా 7 స్థానాలు గెలుచుకునే బలం మాత్రమే ఉండగా.. ఎస్పీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేయడంతో మరో స్థానాన్ని దక్కించుకుంది.

ఇక హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్న ఏకైక స్థానాన్ని బలం ఉన్నప్పటికీ కాంగ్రెస్ గెలవలేకపోయింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు బీజేపీకి ఓటేయడంతో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కొవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు



బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%-- 29801040, 98485 40371





### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.



**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



**జగిత్యాల** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా గురువారం రోజున 97.13 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7049 మందికి గాను 6875 మంది పరీక్షలు హాజరయ్యారని, 174 మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న అరవింద్ నగర్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆయా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను దోచి సంపన్నులకు కట్టబెడుతున్న మోదీ ప్రభుత్వం

- రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం
- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ల రాంబాబు



**జగిత్యాల** కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం పెదవాడిని దోచి సంపన్నులకు కట్టబెట్టి కార్పొరేట్ దారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని తెలంగాణా భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ల రాంబాబు విమర్శించారు.
దేశవ్యాప్త పిలుపులో భాగంగా భవనిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ రాజేశ్వరమ్మ కు తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ అదర్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవనిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన మీదటనే ప్రధాని నరేంద్ర మోడీ ఓట్లు అడగాలని లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం చెప్తామని రాంబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కిరణ్ శ్రీ గాధ దేవదాస్ ఎండి ఉస్మాన్ వెన్న మహేష్ అందె వంశీ, శ్రీనివాస్, గుడిపల్లి ఏడుకొండలు ,చిన్నయ్య ధర్మయ్య ఎండి ఆఫీజ్ ,నాయక్ వెన్న మనితేజ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3 నుంచి భారీ పాదయాత్ర

**- విశాఖ ఉక్కు పోరాట కమిటీ**

**విశాఖపట్నం** విశాఖ ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో మార్చి మూడవ తేదీన స్టీల్ ప్లాంట్ పరిశ్రమ నుండి విశాఖ నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించి తలపెట్టినట్లు పోరాట కమిటీ నాయకుడు సిహెచ్ నర్సింగ్ రావు తెలిపారు. విశాఖ నగరంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు స్టీల్ ప్లాం ట్ పోరాట కమిటీ పోరాటాలు కారణం గా కేంద్ర ప్రభుత్వం పరిశ్రమను అమ్మ లేకపోయిందని, అయినప్పటికీ ప్రయ త్నాలు మాత్రం చేస్తూనే ఉందని తెలి పారు.
ఈ విధానాలను ఖండిస్తూ తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసే పనులు చేయొద్దని హెచ్చరించారు. ఆంధ్ర రాష్ట్రానికి ఒక్క భారీ పరిశ్రమ కూడా రాలేదు గాని పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే అబద్ధాలు చెబుతు న్నాయని పేర్కొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు

**విశాఖపట్నం** బీజేపీ హఠావో.. దేశ్కో బచావో అనే నినాదంతో విశాఖ వేదికగా ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలు కార్మిక,ప్రజా సంఘాల నేతలు పాల్గొని కేంద్ర నిరంకుశ వైఖరి కారణంగా ప్రజలు,కార్మికులు కొల్పోతున్న సామాజిక హక్కులపై గళమెత్తారు. ప్రజా, వ్యతిరేక విధానాలు, పరిపాలనను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని సిపిఐ నేత జేవి సత్యన్నారాయణ అన్నారు. జాతీయ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు దారా దత్తం చేస్తున్నారని అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాన మంత్రి ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. కనీస వేతనాలు అమ లుచేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తూ ప్రజా సందను లూటీ చేస్తున్నారన్నారు.

# మైదానంలో అసభ్యకర ప్రవర్తన.. స్టార్ ఫుట్‌బాలర్‌పై నిషేధం



**న్యూ డిల్లీ** స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో భారీ షాక్ తగిలింది. మైదానంలో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు అతడిపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాదు రూ. 2 లక్షల జరిమానా కూడా చెల్లించనున్నాడు. సౌదీ అరేబియా లీగ్ లో భాగంగా ఫిబ్రవరి 25న అల్ నస్రీ, అల్ షాబాద్ జట్లు తలపడ్డాయి. మ్యాచ్ సమయంలో కొందరు మెస్సీ మెస్సీ అంటూ నినాదాలు చేశారు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన రొనాల్డో వాళ్లకు అసభ్యకరమైన గెశ్చర్ చూపించాడు. మెస్సీ మద్దతుదారులకు తన పురుషాంగం చూపిస్తూ 'మీరు ఏమీ పీకలేర'నే అర్థం వచ్చేలా పోజు పెట్టాడు. దాంతో, స్టార్ ఆటగాడైన రొనాల్డో ప్రవర్తనపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. అల్ షాదాబ్ క్లబ్ అతడిపై సౌదీ లీగ్ క్రమశిక్షణ, ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేసింది. దాంతో, రొనాల్డోపై ఒక మ్యాచ్ నిషేధంతో పాటు 10,000 సౌదీ రియాల్‌లను జరిమానాగా విధించింది. అంతేకాదు అల్ షాబాద్ జట్టుకు 20,000 సౌదీ రియాల్స్ చెల్లించాల్సిందిగా రొనాల్డోను ఆదేశించింది.

# సోనియాగాంధీ రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం



**కమాన్ పూర్** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుదిల్ల శ్రీధర్ బాబు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు రామగిరి మండలం సెంటినరీ కాలనీలో పాలాభిషేకం గురువారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం మరో రెండు ఇలాంటి పథకాలను అమలు శ్రీకారం చుట్టి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మరియు 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ ప్రారంభించడంతో కాంగ్రెస్ పార్టీ సెమినార్ కాలనీ టౌన్ అధ్యక్షురాలు పబ్బతి రాధారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా రామగిరి ఎంపీపీ ఆర్ దేవక్క కొమురయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పేద ప్రజలకు అండగా ఉండేందుకే మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబు పథకాలను రూపొందించడం జరిగిందని అన్నారు. కాగా సిలిండర్ ధర 500 తగ్గించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలతో ధరలు కొండెక్కి కూర్చున్నాయని పేద ప్రజలకు న్యాయం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించడం జరిగిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం తీసివేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం ప్రచార కమిటీ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, ఎంపీటీసీలు కోప్పుల గణపతి ఎస్సీ సెల్ అధ్యక్షుడు సండే పోషం నాయకులు తీగల సమ్మయ్య మోత్కూరి నవీన్ మురళీకృష్ణ శ్రీధర్ వీణ ఆర్చి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆరెల్లి విజయ టేకుర్ల స్వరూప శ్రీరాముల వనిత తరంగిణి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వరం..రివర్స్ మార్టిగేజ్

**- సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**జగిత్యాల** సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థిక అవసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయ కౌన్సెలింగ్ కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి, ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని బ్యాంకు లో "రివర్స్ మార్టిగేజ్ "చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు. ఆ తల్లిదండ్రులు బతికున్నంత వరకు పోషణ ఖర్చులు ఈ రివర్స్ మార్టిగేజ్ ద్వారా ఆ బ్యాంకు నుంచి నెల నెలా అవసరమైన పోషణ, తదితర ఖర్చులకు సరిపడా డబ్బు అప్పుగా పొందే వీలుందని, దీనికి ఎలాంటి వడ్డీ కట్టాల్సిన అవసరం లేదని, ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని, ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు, వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు. ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు. జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అప్పీలెట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా, జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు ట్రిబ్యునల్ చైర్మన్లు గా సీనియర్ సిటీజేన్స్ కేసులను సత్వరం పరిష్కరిస్తుండడం పట్ల హరి ఆశోక్ కుమార్ తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,జిల్లా కోశాధికారి వి.ప్రకాష్ ,కౌన్సిలింగ్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి రాజ్ గోపాల్ చారి,విట్టల్, పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,ఎండి.ఎక్బాల్ ,సయ్యద్ యూసుఫ్ ,నారాయణ,దేవేందర్ రావు,మురళీధర్,హన్మాండ్లు వివిధ యువజన సంఘాల ప్రతినిధులు ధోనూరి భూమాచారి,కిరణ్ కుమార్,పద్మ,విజయ,టీ బీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,తదితరులు పాల్గొన్నారు.

# పాత సర్వే ప్రకారం హైవే రోడ్డును నిర్మించండి

- భూములు కోల్పోతున్న బాధితుల ఆందోళన



**కోరుట్ల** : పాత సర్వే ప్రకారం హైవే రోడ్డును నిర్మించండని నేషనల్ హైవే బైపాస్ రోడ్డులో భూములు కోల్పోతున్న బాధితులు గురువారం ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే... నిజామాబాద్ నుండి జగదల్పూర్ వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుచున్నవి. అందులో భాగంగా కోరుట్ల పట్టణంలో గత కొన్ని రోజుల నుండి నేషనల్ హైవే సర్వే అధికారులు రోడ్డు వెళ్లే ప్రాంతంలో సర్వే చేస్తున్నారు. కాగా తాజాగా గురువారం రోజున మళ్లీ సర్వే చేసేందుకు అధికారులు వచ్చారు. గతంలో చేసిన సర్వేలో వేరే భూముల నుండి నేషనల్ హైవే వెళుతుందదని, కానీ ప్రస్తుతం ఆ విధంగా కాకుండా తమ భూముల నుండి నేషనల్ హైవే వెళుతున్నట్లు సర్వే చేస్తున్నారని భూములు కోల్పోతున్న బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం కూడా ఇలాగే సర్వేకు వచ్చిన అధికారులను తాము అడ్డుకున్నామని,విషయం తెలుసుకున్న ఆర్డీవో సంఘటన స్థలానికి వచ్చి తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు . ఈ సందర్భంగా పసుల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ తాతలు సంపాదించిన ఆస్తి అని , భూములు కోల్పోతే దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం గతంలో చేసిన సర్వే విధంగా హైవే బైపాస్ రోడ్డును నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తమ భూముల నుండి కాకుండా పాత సర్వే ప్రకారం నేషనల్ హైవే బైపాస్ నిర్మాణం చేయాలని, లేదంటే తమ భూములకు నష్టపరిహారం ఎంత ఇస్తారు, ఎప్పుడు ఇస్తారు తెలపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ,రాష్ట్ర ముఖ్యమంత్రి నీ కలుస్తామన్నారు. గేలే శ్రీనివాస్, అల్లే నరేందర్, పసుల రాంగోపాల్, చంటి చంద్రబాబు, పసుల హరీష్, చంటి శ్రీనివాస్, ఆ ప్రాంత రైతులు తదితరులు ఉన్నారు.

# గోవిందరాజ స్వామి ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభం

**తిరుపతి** తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయం లో నిత్యాన్నదానం కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి గురువారం ప్రారంభించారు. భూమన అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తాం. ఈరోజు నుంచి రోజుకి రెండువేల మంది భక్తులకు సరిపడేలా శ్రీగోవింద రాజస్వామి ఆలయం వద్ద నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. తిరుమలలో రోజూ లక్ష మంది నిత్యాన్నదాన పథకం ద్వారా భోజనం చేస్తున్నారు. గతంలో నేను టీటీడీ పాలక మండలి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తిరుమల వచ్చిన ప్రతి భక్తుడూ అన్నదానంలో భోజనం తినే ఏర్పాటు చేయడం జరిగింది. అదే సమయంలో తిచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద కూడా నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాం. తర్వాత ఒంటిమిట్టలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇక్కడ ప్రతి రోజూఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ

- చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిపి శ్రీనివాస్



**పెద్దపల్లి** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ పేరుతో డ్రోన్ నిఘా ప్రారంభించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏసీపీ, సర్కిల్, స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్, కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి రికార్డులను, సిసి కెమెరాల పనితీరు ను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు పై, జిల్లా కేంద్రంతోపాటు గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా సహకరించాలన్నా రు. అలాగే బ్లూకోట్స్ టీమ్‌లు 24 గంటలపాటు పని చేస్తాయన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.
×పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ....
అసాంఘీక శక్తుల నిర్మూలనకు పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెడతామని సీపీ తెలిపారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్‌లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ప్రారంభిస్తామన్నారు. పెద్దపల్లిలో విజయవంతమైతే కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి రమేష్, సీఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవతరగతి పరీక్షల నిర్వహణ పై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశపు హాలులో విద్యా, రెవిన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, సమాచార, మున్సిపల్, విద్యుత్, వైద్య, రవాణా, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం పదోతరగతి పరీక్షలు నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం.9:30 నుండి మధ్యహం12:30 వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 117 పాఠశాలల నుండి 1781 బాలురు, 1766 మంది బాలికలు మొత్తం 3547 మంది విద్యార్ధులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. ఇందుకు గాను జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఓకేనషల్ థియరీ పార్టు 1, 2 పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకునేందుకు రూట్లు వారిగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలు తరలింపుకు రెండు రూట్లుగా విభజించినట్లు చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకుఓఆర్ఎస్ ప్యాకెట్స్, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో సురక్షిత త్రాగు నీరు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ,ఫ్యాన్లు, లైట్లు, వెలుతురు సక్రమంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గాలి, వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశ్న పత్రాలు తరలింపులో ఎస్కార్ట్ వాహనం ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్ష ప్రశ్నపత్రాలను భద్రపరచుటకు పోలిస్ స్టేషన్ల లో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకువెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చే టప్పుడు పటిష్ట పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీయింగ్ మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలనీ పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. పరీక్ష నిర్వహణ అనంతరం పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు బందోబస్తు తో తరలించాలని సమాధాన పత్రాలను పకడ్బందీగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ చేపట్టాలని అన్నారు. రవాణా సౌకర్యాలు సరిగా లేని పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని చెప్పారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనలపై పరీక్షా కేంద్రాల్లో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు ను తనిఖీ చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ నరేష్ కుమార్ , జిల్లా విద్యాశాఖ అధికారిరాం కుమార్, డిపిఆర్ఓ శ్రీనివాసరావు , డి.ఎం.హెచ్.ఓ డా.మధుసూదన్, రవాణా అధికారి సమదాని, ఆర్.టి.సి, పోస్టల్ అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ముస్లింలకోసమే బీజేపీతో పొత్తు పెట్టుకోలేదు

**ప్రొద్దుటూరు** రాజశేఖర్ రెడ్డి కి ముస్లిం కమ్యూనిటీ ఫస్ట్ నుండి కూడా సంపూర్ణమైన అభిమానులని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి మరణాంతరం జగన్మోహన్ రెడ్డి ని అభిమానించారు. భారతీయ జనతా పార్టీతో మతతత్వం పార్టీ అని అన్నారు. అన్ని కులాలను అన్ని మతాలను సమాన హక్కులను, అవకాశాలు ఇచ్చే పార్టీ కాదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బీజేపీ లోకి ఆహ్వానించినా రాష్ట్రంలో ఉన్న ముస్లిం,మైనార్టీ ల కోసం పొత్తు పెట్టుకోలేదు జగన్మోహన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ ఢిల్లీకి పోయి కాళ్ల బేరాలు తెలుగుదేశం, జనసేన లతో పొత్తులు పెట్టుకోవాలి అడుగుతున్నారు. బీజేపీ వాళ్ల బూట్లు నాకే పరిస్థితి చంద్రబాబు నాయుడు దనిఅన్నారు.

# రేవంత్ ఆపరేషన్ గ్రేటర్

నేత సైతం త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

### చేరికలతో కాంగ్రెస్ బలపడుతుందా.?

2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ కేవలం 18.3 శాతం ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. రేవంత్ పీసీసీ చీఫ్ అయ్యాక జరిగిన గ్రేటర్ ఎన్నికల్లోనూ పెద్దగా ఫలితం రాలేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ న్యాయకత్వం కొత్త అభ్యర్థిని బరిలోనిలిపే అవకాశం ఉంది. ఎంపీ సీటుకు సంబంధించి స్పష్టమైన హామీ తర్వాతే బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరినట్టు సమాచారం. సికింద్రాబాద్ అభ్యర్థిగా బొంతు రామ్మోహన్ ను ఖరారు చేసినా ఆశ్చర్యం లేదు. జనాభాలో ముస్లిములు 59 శాతం ఉన్న హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిపేందుకు ప్రజాధారణ మెండుగా ఉన్న మైనారిటీ నేత కోసం కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది.

### మల్కాజిగిరిలో గెలిపించడం రేవంత్‌కు అత్యంత కీలకం

గత లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిని గెలిపించడం తెలంగాణ ముఖ్యమంత్రికి ప్రతిష్టాత్మకంగా మారింది. మల్కాజ్‌గిరి, చేవెళ్లతో పాటు ప్రతి లోక్‌సభ స్థానానికి ఇద్దరు నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలలో ప్రచారం జరుగుంతుంది. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ద్వారా పార్టీ అధిష్టానం వద్ద మరొకసారి మెప్పు పొందేదుకు రేవంత్ రెడ్డి తన పూర్తి శక్తిని వడ్డుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే జరిగితే రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణలో మరింతగా బలపడుతుంది. అందుకే సర్వశక్తులు ఒడ్డటం ఖాయంగా కనిపిస్తోంది.

# కోటి ఇళ్లకు ఫ్రీ కరెంట్

ముఫ్త్ బిజిలి యోజనను తీసుకువచ్చింది. ఈ పథకం అమలులో భాగంగా కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశంలో అర్హులైన కోటి కుటుంబాలకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. ఇక ఈ రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్‌కు మంత్రివర్గం రూ.75,021 కోట్లతో ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు వెబ్‌సైట్‌లో గృహ వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించిన తర్వాత ఈ పథకం గురించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేశారు. ఆ తర్వాత ఇటీవల ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనూ ఈ పీఎం సూర్య ఘర్ పథకానికి కేటాయింపులు చేశారు. ఈ నెల 13 వ తేదీన ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఒక కిలోవాట్ సోలార్ ప్యానళ్లకు రూ.30 వేల వరకు సబ్సిడీ పొందే అవకాశం కల్పించారు. మిగిలిన డబ్బును బ్యాంకులు లోన్ల రూపంలో అందిస్తాయి. 2 కిలోవాట్‌లకు రూ.60 వేలు 3 అంతకంటే ఎక్కువ కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకుంటే రూ.78 వేలు రాయితీగా ఇస్తారు. ఇక ఈ పథకం కోసం అమలు చేసుకునేందుకు ముందుగా పిఎం సూర్య ఘర్ పోర్టల్‌లో పేరు రిజిస్టర్ చేసుకుని వివరాలు ఎంటర్ చేయాలి. రాష్ట్రం పేరు, విద్యుత్ సరఫరా చేసే కంపెనీ పేరు, విద్యుత్ కనెక్షన్ వినియోగదారుడి నంబర్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలు సమర్పించాలి. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత విద్యుత్ కనెక్షన్ నంబర్, మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి రూఫ్‌టాప్ సోలార్ కోసం అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. అప్లికేషన్ పూర్తి అయిన తర్వాత డిస్కమ్ సంస్థలు అనుమతులు ఇచ్చేవరకు వేచి చూడాలి. అనుమతి వచ్చిన తర్వాత డిస్కమ్‌లోని నమోదిత విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇన్‌స్టాలేషన్ పూర్తి అయిన తర్వాత ఆ ప్లాంట్ వివరాల్ని పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత డిస్కమ్ అధికారులు తనిఖీలు చేసి పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫికెట్ ఇస్తారు. ఈ సర్టిఫికెట్ పొందిన తర్వాత బ్యాంకు అకౌంట్ వివరాలు సమర్పిస్తే నెల రోజుల్లోగా ఖాతాలో సబ్సిడీ జమ అవుతుంది.

# ఏపీ కాంగ్రెస్ టిక్కెట్లకు ఫుల్ డిమాండ్

నమ్మకంతో ఉన్నారు. ఈ రోజుతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు విరామం ఇస్తారు. మార్చి ఒకటో తేదీన తిరుపతిలో.. ప్రత్యేకహోదా పై సంకల్ప ప్రకటన చేయనున్నారు. ప్రధాని మోదీ తిరుపతిలో ప్రత్యేకహోదా ఇస్తామని చెప్పి తర్వాత మోసం చేసినందున..తాము అక్కడే ప్రతిజ్ఞ చేస్తామని షర్మిల అంటున్నారు.

### ఇతర పార్టీల్లో సీటు దక్కని వారు కాంగ్రెస్ వైపు వస్తారా.?

మరో పది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ లోపే అభ్యర్థుల్ని ఖరారు చేసి విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇతర పార్టీల్లో చోటు దక్కని వారు కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు వస్తారని షర్మిల భావిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలతో బహిరంగసభలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్యలను ఆహ్వానించి ప్రచారం చేయాలనుకుంటున్నారు.ఈ సారిఓటుబ్యాంక్ పెంచుకోవాలన్న లక్ష్యంతో షర్మిల ఉన్నారు.

# సెల్ఫ్ మర్డర్ ప్లాన్

తానే హత్య ప్రయత్నం చేసుకుని పోలీసులకు కంప్లైంట్ ఇచ్చుకున్నారు. తన మీద హత్యాయత్నం జరిగిందని ఉప్పల్ పోలీసులను ఆశ్రయించారు. వారు హత్యాయత్నంపై విచారణ చేయగా అసలు బండారం బయటపడింది. దీంతో భాస్కర్ గౌడ్ పై పోలీసులు కేసు పెట్టారు. ఈ ఘటనలో భాస్కర్ గౌడ్ నిందితుడని తెలియడంతో అతనితో పాటు ఇంకో ఆరుగురిని ఉప్పల్ పోలీసులు రిమాండ్ తరలించారు. ఈ కేసుపై ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో మల్కాజిగిరి డీసీపీ పద్మజా ప్రెస్ మీట్ పెట్టి కీలక వివరాలు చెప్పారు. "భాస్కర్ గౌడ్ అనే వ్యక్తి బోడుప్పల్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను సినీ నిర్మాతగాను, బీజేపీ హిందీ ప్రచార కమిటీ గాను వ్యవహరిస్తున్నారు. అయితే తను సమాజంలో పలుకుబడి కోసం ఈ మర్డర్ ప్లాన్ చేయించుకున్నాడు. తనకు గన్ మేన్లు వెంట ఉంటే సమాజం తనను గౌరవిస్తుందని దురుద్దేశంతో ఈ మర్డర్ ప్లాన్ చేశాడు. ఫిబ్రవరి 24వ తేదీన ఉప్పల్ భగాయత్ లో ఈ మర్డర్ ప్లాన్ జరిగింది. ఈ మర్డర్ ప్లాన్ కోసం రూ.2,50,000 ఒప్పందాన్ని భాస్కర్ గౌడ్ కుదుర్చుకున్నాడు. భాస్కర్ గౌడ్ పై జంట నగరాల్లోని పోలీస్ స్టేషన్ లో ఏడు కేసులు నమోదు అయ్యాయి. వీరివద్ద నుంచి ఇన్నోవా వాహనం, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నాం. ఈ మర్డర్ ప్లాన్ కు సహకరించి భాస్కర్ గౌడ్ తో పాటు మరో ఆరుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించాం" అని డీసీపీ పద్మజ తెలిపారు. ఇంకో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆమె చెప్పారు.

# మేడారం జాతర హుండీ లెక్కింపు ప్రారంభం

చూసిన సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఇలా పదుల సంఖ్యలో అంబేద్కర్ ఫోటోతో ముద్రించిన రూ.100 నోట్లు భారీగా బయటపడ్డాయి. ఇప్పటివరకూ 20కి పైగా నకిలీ కరెన్సీని గుర్తించి వాటిని పక్కన పెట్టారు. కాగా, మేడారం జాతరలో మొత్తం 518 హుండీలు ఏర్పాటు చేయగా అవన్నీ నిండిపోయాయి. అయితే, గత జాతరలో కొంత మంది భక్తులు విచిత్రంగా వారి కోరికలను పేపర్ పై రాసి హుండీలో వేశారు. ఈసారి ఫేక్ కరెన్సీ బయటపడింది.

### వారం నుంచి 10 రోజులు

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 21 నుంచి 24 వరకు మేడారం సమ్మక్క సారలమ్మల జాతర ఘనంగా జరిగింది. దాదాపు 1.40 కోట్ల మంది భక్తులు వన దేవతలను ద ర్శించుకున్నారని అధికారులు అంచనా వేశారు. భక్తులు కానుకలను సమర్పించేందుకు దేవాదాయ శాఖ 518 హుండీలను ఏర్పాటు చేసింది. గురువారం హుండీల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కాగా 350 మంది సిబ్బంది కౌంటింగ్ లో పాల్గొంటున్నారు. 150 మంది దేవాదాయ శాఖ సిబ్బంది. 200 మంది స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు హుండీలు లెక్కిస్తున్నారు. నోట్లు, కాయిన్స్, బియ్యం వేరు చేయడం కోసం అధికారులు ప్రత్యేకంగా రెండు మిషన్లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ హాల్ లో నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కౌంటింగ్ కొనసాగుతుంది. హుండీల లెక్కింపు పూర్తయ్యే సరికి వారం నుంచి పది రోజులు పడుతుందని మేడారం ఈఓ రాజేందర్ తెలిపారు.

### మేడారం పరిసరాల్లో దుర్గంధం

అటు, జాతర ముగిసిన అనంతరం మేడారం పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. నాలుగు రోజుల పాటు జరిగిన జాతరకు కోటికి పైగా భక్తులు తరలివచ్చి వన దేవతలను దర్శించుని మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులు వదిలి వెళ్లిన వ్యర్థాలతో జాతర పరిసరాల్లో ఈగలు, పురుగుల, క్రిమి కీటకాలు వ్యాపిస్తున్నాయి. ఓ వైపు దుర్వాసన, మరోవైపు ఈగల ప్రభావంతో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండలేని పరిస్థితి కనిపిస్తోంది. ప్రశాంతమైన అటవీ ప్రాంతం చెత్త, ప్లాస్టిక్, కోళ్లు, మేకల వ్యర్థాలతో పాటు మలమూత్ర విసర్జనలతో నిండిపోయింది. మేడారం పరిసర ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ఎక్కడ చూసినా భక్తులు వదిలిన ఫుడ్ వేస్ట్, ప్లాస్టిక్, కోళ్లు, మేకల వ్యర్థాలు కనిపిస్తున్నాయంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. మేడారం, రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి గ్రామాల ప్రజలు తాత్కాలికంగా ఊర్లను ఖాళీ చేసి వెళ్తున్నారని, అనేక మంది రోగాల బారిన పడుతున్నారని మేడారం వాసి రాజ్ కుమార్ తెలిపారు. 75 శాతం పారిశుధ్య పనులు పూర్తయ్యాయని, ఒకటి రెండు రోజుల్లో సాధారణ స్థితికి వస్తుందని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకయ్య తెలిపారు.

# 'మెగా డీఎస్సీ' నోటిఫికేషన్ విడుదల

ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. ఇక మొత్తంగా చూస్తే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) - 6,508 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ - 2,629 పోస్టులు, లాంగ్వేజ్ పండిట్ - 727, పీఈటీలు - 182 పోస్టులు, ప్రత్యేక కేటగిరీ విభాగంలో స్కూల్ అసిస్టెంట్లు 220 పోస్టులు, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి.

### మార్చి 4 నుంచి దరఖాస్తులు

టీఎస్ డీఎస్సీ-2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4 నుంచి ప్రారంభంకానుంది. ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన నేపథ్యంలో 46 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్షల తేదీలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే తెలియజేస్తామని ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. గతేడాది సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దుకు ప్రభుత్వం ఫిబ్రవరి 28న రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాతపోస్టులకు కొత్తగా ఖాళీలను జతచేస్తూ తాజాగా కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటిచే ప్రకటించారు. అంటే పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. గతేడాది విడుదల చేసిన డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

### సమస్య తలెత్తకుండా అధికారుల జాగ్రత్తలు

రాష్ట్రంలోని నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. దాదాపు 4 లక్షల మంది ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. వాళ్లంతా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాలు మొదలుకొని ఫలితాల వరకూ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై మరింతగా దృష్టి పెట్టారు. పాస్‌వర్డ్స్, ఆన్‌లైన్ వ్యవస్థ భద్రతాంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. సాంకేతిక విభాగంలో ప్రైవేటు సంస్థల పాత్ర ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు. కీలకపాత్ర పోషించే అధికారులు ప్రతి అంశాన్నీ పరిశీలించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

# నువ్వో నేనో.. డైరెక్ట్‌గా తేల్చుకుందాం రా

సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలోనే తేల్చుంకుందాం రా" అంటూ రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మరి ఈ ఛాలెంజ్ పై రేవంత్ రెడ్డి ఎలా స్పందించనున్నారన్నది సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది."గెలిచిన ప్రతిసారి మగవాడిని ఒడితే కాదు అంటావా కొడంగల్‌లో ఒడిపోయినప్పుడు మగాడివి కాదా, మగాడివి అయితే రైతులకు 2 లక్షల రుణ మాఫీ చెయ్యి. ఆడబిడ్డలకు 2500 ఇవ్వు. ఇచ్చిన 420 హామీలు అమలు చెయ్యి. నీ లాజిక్ ప్రకారం ఆడవాళ్లు రాజకీయాల్లో గెలవొద్దా ఇవేం మాటలు. రేవంత్‌కు ఇన్‌ఫ్రియారిటీ కాంప్లెక్స్ ఉంది. కొండగల్, జీహెచ్‌ఎంసీ సమయంలో పోటీ చేసి సవాల్ విసిరి పారిపోయిండు. ఆయన మాటకు విలువ ఏం ఉంది. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. నాది మేనేజ్ మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియంకాది ఏం కోటా..? రేవంత్ రెడ్డిది మాత్రం పేమెంట్ కోటా. మాణిక్కం ఠాకూర్‌కి డబ్బులిచ్చి పదవులు తెచ్చుకున్న పేమేంట్ కోటా. పేమేంట్ కోటాలో సీటు తెచ్చుకున్నందుకే రేవంత్ రెడ్డి ఢిల్లీకి పేమెంట్ చేయాలి. బిల్డర్లను బెదిరించాలి వ్యాపారులను బెదిరించాలి ఢిల్లీకి కప్పం కట్టాలి, బ్యాగులు మోయాలి అందుకే భవన నిర్మాణ అనుమతులు ఆపారు. అయన నేనే సీఎం అని అన్ని సార్లు చెప్పుకుంటున్నారు ఆయనకు ఆయననే సీఎం అన్న నమ్మకం కూడా లేదా.?" అంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మరోవైపు తాము మేడిగడ్డ వెళ్తామంటే వాళ్లు పోలవరం వెళ్తామంటున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను పరిశీలించి తీరుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. బ్యారేజీలను పరిశీలించాక అన్నారంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్నారు. మేడిగడ్డకు 200 మంది నాయకుల బృందంతో వెళ్లబోతున్నట్లు కేటీఆర్ తెలిపారు. చిన్న విషయాన్ని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని ఏదైనా చిన్న పొరపాటు జరిగితే ప్రభుత్వం దాన్ని సరిచేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కానీ ఇలా రాజకీయంగా వాడుకోవాలని చూడకూడదని కేటీఆర్ హితవు పలికారు.

# హస్తినకు చంద్రబాబు, పవన్ కల్యాణ్

సీట్ల సర్దుబాటుపై చర్చించిన అనంతరం జేపీ నడ్డాతో కలిసి మార్చి 2న పొత్తులపై చంద్రబాబు, పవన్ అధికారిక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తుపై దాదాపు క్లారిటీ వచ్చింది. ఇటీవల టీడీపీ, జనసేన అభ్యర్థుల ప్రకటన సందర్భంగా బీజేపీతో పొత్తు ఖాయమైందనేలా పవన్ క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పొత్తులో కలిసి వస్తుండటం వల్ల తాను సీట్లను తగ్గించుకున్నట్లు పవన్ స్పష్టం చేశారు. తమ పొత్తుకు బీజేపీ ఆశీస్సులు కూడా ఉన్నాయని తెలిపారు. ఇక బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ, జనసేన ఉమ్మడి బహిరంగ సభలో కూడా బీజేపీతో పొత్తు ఉంటుందంటూ పవన్ చెప్పేశారు. దీంతో మూడు పార్టీల పొత్తు లాంఛనమేనని తెలుస్తోంది.టీడీపీ, జనసేన సీట్ల ప్రకటనకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అమిత్ షా, జేపీ నడ్డాలతో సమావేశమయ్యారు. ఏపీలో బీజేపీతో పొత్తుపై సంప్రదింపులు జరిపారు.

బీజేపీ కూడా పొత్తులో కలిసేందుకు రెడీగా ఉంది. చంద్రబాబుతో భేటీ తర్వాతి రోజు ఓ జాతీయ మీడియా ఛానెల నిర్వహించిన సదస్సులో ఏపీలో పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో పొత్తులపై త్వరలోనే క్లారిటీ వస్తుందని, ఎన్డీయేలోకి కొత్త పార్టీలు వస్తున్నాయంటూ వ్యాఖ్యానించారు. దీంతో టీడీపీ, జనసేనతో పొత్తు గురించే అమిత్ ఆ తరహా వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. జగన్‌ను ఎన్నికల్లో ఎదుర్కోవాలంటే బీజేపీ అండ కూడా అవసరమని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో బీజేపీతో కలుపుకునేందుకు సిద్దంగా ఉన్నారు. అయితే పొత్తులో భాగంగా బీజేపీకి ఎన్ని సీట్లు ఇస్తారనేది కీలకంగా మారింది. అసెంబ్లీ కంటే లోక్‌సభ సీట్లను ఎక్కువగా బీజేపీ ఆశిస్తోంది. బీజేపీకి 9 అసెంబ్లీ, 5 లోక్‌సభ స్థానాలు కేటాయించే అవకాశముందని చెబుతున్నారు. జనసేన, బీజేపీకి కలిసి మొత్తంగా 33 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలు కేటాయించేలా ఒప్పదం కుదిరినట్లు వార్తలొస్తున్నాయి. పొత్తులపై అధికారిక ప్రకటన తర్వాత రెండు, మూడు రోజుల్లో రెండో జాబితా విడుదలయ్యే అవకాశముంది. ఇప్పటికే టీడీపీ, జనసేన కలిసి అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశాయి. ఇందులో 99 సీట్లను అభ్యర్థులను ప్రకటించారు. జనసేన 24 సీట్లల్లో పోటీ చేయనుండగా తొలి జాబితాలో 5 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.

# ఏపీలో వాలంటీర్లకు శుభవార్త

ప్రదాన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గాలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ, ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచింది

ప్రభుత్వం.రాష్ట్రవ్యాప్తంగా 2,55,464 మందికి మొత్తంగా రూ.392.05 కోట్ల నగదు పురస్కారాలు. దీంతో పాటు, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా తదితర పథకాల లబ్దిదారుల మనోభావాలను అత్యుత్తమంగా సేకరించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎంపిక చేయబడిన 997 మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా నగదు బహుమతులు ఒక్కో వాలంటీర్ కు మండల, పట్టణ, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో రూ. 15 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ. 25 వేల చొప్పున మొత్తం రూ. 1.61 కోట్ల నగదు బహుమతుల ప్రదానం చేశారు.సేవా వజ్ర అవార్డు కింద సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ. 45,000 నగదు బహుమతి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వాలంటీర్లకు 175 నియోజకవర్గాలలో 875 మంది వాలంటీర్లకు సేవా వజ్ర పురస్కారాల ప్రదానం చేశారు. సేవా రత్న అవార్డుకు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ. 30,000 నగదు బహుమతి. ప్రతి మండలం/మున్సిపాలిటీ పరిధిలో 5 మంది చొప్పున, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 10 మంది చొప్పున టాప్ 1 ర్యాంకు సాధించిన వాలంటీర్లకు మొత్తంగా 4,150 మందికి సేవా రత్న పురస్కారాల ప్రదానం అందజేశారు. సేవా మిత్ర కింద సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్ తో పాటు రూ.15,000 నగదు బహుమతి. రాష్ట్రవ్యాప్తంగా ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదులు, వివాదాలు లేకుండా పని చేసిన 2,50,439 మంది వాలంటీర్లకు సేవామిత్ర పురస్కారాల ప్రదానం చేశారు.

# రైతుల హామిని నేరవేర్చిన సీఎం జగన్

**- మంత్రి కాకాణి**

**నెల్లూరు** అయిదు విడతల్లో 67,500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసాం. రైతులకు సంబందించి ఇచ్చిన హామిని సీఎం జగన్ నెరవేర్చారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. 57 నెలల పరిపాలనలో రైతులకు చేసిన లబ్దిని వారికీ గర్వంగా చెబుతున్నాం. ప్రకృతి విపత్తులు వల్ల నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకపోతే.. వాటిని కూడా మా ప్రభుత్వమే ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన దాని కన్నా ఎక్కువ ధరకు దాన్యాన్ని రైతులు అమ్ముకునేలా చర్యలు తీసుకుంటున్నాం. బేషరత్ గా రుణమాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు.. మాట తప్పి వారిని మోసం చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క రైతైనా సంతోషంగా ఉన్నారా..? అయన దరిద్రుడు కాబట్టే కరువు కాటకాలు విలయతాండవం చేసాయి. నీరు చెట్టు పథకం పేరుతో టీడీపీ నేతలు 50 వేల కోట్లు దోచుకున్నారని అన్నారు.

# తిరుపతి నుంచే కాంగ్రెస్ ఆందోళన

**తిరుపతి :** అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది రూ.5 వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నాం. ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హోదా.. గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా.. ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరాను. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి.ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదు. రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హోదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదు. ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవు. ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా పోయింది. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు.. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారు" వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

# హిమాచల్‌లో ముదిరిన సంక్షోభం ఆ ఆరుగురిపై వేటు

**సిమ్లా :** హిమాచల్ ప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కి పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేసింది కాంగ్రెస్. ఫిరాయింపుల వ్యతిరేక చట్టం కింద వాళ్లపై ఈ చర్యలు తీసుకున్నట్టు కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ కుల్‌దీప్ సింగ్ పఠానియన్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలు ఎప్పటికప్పుడు నాటకీయంగా మారిపోతున్నాయి. బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన సుఖ్విందర్ సింగ్ సుఖు ప్రభుత్వం దానికి ఆమోద ముద్ర వేసింది. అంతకు ముందు దాదాపు 15 మంది బీజేపీ ఎమ్మెల్యేలను సభ నుంచి బహిష్కరించింది. సభలో అనవసరంగా గందరగోళం సృష్టిస్తున్నారని స్పీకర్ మండి పడ్డారు. ఇప్పుడు ఫిరాయింపుకి పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేశారు. "కాంగ్రెస్ గుర్తుతో పోటీ చేసి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు ఫిరాయింపుల వ్యతిరేక చట్టం ప్రకారం నిందితులే. వీళ్లకు సభలో కొనసాగే అర్హత లేదని స్పష్టం చేస్తున్నాను. అందుకే వాళ్లపై అనర్హతా వేటు వేస్తున్నాను"

**- కుల్‌దీప్ సింగ్ పఠానియన్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్**

**ఏం జరిగింది..?** రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున అభిషేక్ మను సింఘ్వీ పోటీ చేశారు. బీజేపీ తరపున హర్ష్ మహాజన్ బరిలోకి దిగారు. అయితే...ఈ ఓటింగ్ జరిగిన సమయంలో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కి పాల్పడ్డారు. ఫలితంగా బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్ గెలుపొందారు. దీనిపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్ పూర్తైన వెంటనే హరియాణాకి వెళ్లిపోయారు. ఆ తరవాత బీజేపీ నేతలు అసెంబ్లీలో సుఖ్విందర్ సింగ్ సుఖు ప్రభుత్వానికి బలపరీక్ష నిర్వహించాలని గవర్నర్‌ని కోరారు. ఇప్పుడు ఆరుగురు ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయడం వల్ల కాంగ్రెస్ బలం 40 నుంచి 34కి పడిపోయింది. ఫలితంగా...అక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటికే సుఖ్విందర్ సింగ్ సుఖు రాజీనామా చేసినట్టు పుకార్లు వచ్చాయి. దీనిపై ఆయన వెంటనే స్పష్టతనిచ్చారు. తాను రాజీనామా చేయలేదని, ఐదేళ్ల పాటు తమ ప్రభుత్వం కొనసాగుతుందని వెల్లడించారు.

హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం 68 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 35 సీట్లలో విజయం సాధిస్తే ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలవుతుంది. 2022లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 40 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 25 సీట్లకు పరిమితమైంది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో కాంగ్రెస్ బలం మొత్తం 43కి చేరుకుంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల్ని పరిశీలిస్తే...ఒకవేళ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తమ మద్దతుని ఉపసంహరించుకుంటే కాంగ్రెస్ బలం 34కి పడిపోతుంది. అంటే...మ్యాజిక్ ఫిగర్ కోల్పోతుంది.

అంటే ప్రభుత్వం కూలిపోతుంది. అయితే...అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు సరిగ్గా జరగవని, ఈలోగానే ప్రభుత్వం కూలిపోతుందని కొంతమంది వాదించారు. కానీ...బడ్జెట్‌ని ప్రవేశపెట్టడమే కాకుండా దానికి ఆమోదం కూడా తెలిపింది సుఖ్విందర్ సింగ్ సర్కార్. అంతే కాదు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలన్న బీజేపీ కుట్ర పని చేయలేదని సుఖ్విందర్ తేల్చి చెప్పారు.

# అగ్ని ప్రమాదం చెలరేగిన మంటలు

**నంద్యాల** నంద్యాలలోని పొగాకు కంపెనీ సమీపంలో ఉన్న ఓ పాత ఇనుప సామాన్ల షాపులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదవశాత్తు జరిగినదా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన ప్రారంభం

**చిత్తూరు** చౌడేపల్లి మండలం ,దిగువ పల్లిలో వెలసిన ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో మాఘమాసం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే లక్ష కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని ఆలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ వి.నాగరాజ రెడ్డి ఈ.ఓ.చంద్రమౌళి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు లక్ష కుంకుమార్చన పూజ కార్యక్రమంలో163 దంపతులు పాల్గొన్నారని ఆలయ ఈవో తెలిపారు.

# అసంతృప్తితో కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్** బిజెపి నాయకుడు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అసంతృప్తితో వున్నారు. అయన మల్కాజ్ గిరి పార్లమెంట్ సీటు ను ఆశిస్తున్న విషయం తెలిసిందే

. ఈటెల రాజేందర్ కు మల్కాజ్ గిరి పార్లమెంట్ సీటు ను కేటాయిస్తుందన్న సమాచారం రావడంతో కూన శ్రీశైలం గౌడ్ తన అనుచరులతో సంప్రదించి భవిష్యత్ కార్యచరణ ప్రకటించే అవకాశం వుంది...

# తార్నాకలో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్** తార్నాకలోని ఓ ఇంట్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. షాక్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు

# శ్రీవిష్ణు చిత్ర టైటిల్ స్వాగ్




రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ హిట్లు కొట్టే టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు తన 40వ పుట్టినరోజు నేడు ఈ సందర్భంగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు . శ్రీ విష్ణు ప్రస్తుతం ఓ భీమ్ బుష్ అంటూ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా లైన్‌లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా శ్రీ విష్ణు తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు స్వాగ్ అనే టైటిల్‌ను అనౌన్స్ చేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా టైటిల్ అనౌన్స్మెంట్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ గ్లింప్స్ ను షేర్ చేశారు. ఈ సినిమా చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ అని మేకర్స్ అనౌన్స్ చేశారు. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఇక ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ వీరు కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటోన్న ఈ ప్రొడక్షన్ నెం 32 చిత్రానికి 'స్వాగ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ.. స్టోరీ ఆఫ్ ది టైటిల్ 'స్వాగ్' వీడియోను మేకర్స్ విడుదల చేశారు.

# దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం



మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు. తమిళ్ విషయానికొస్తే.. కమల్ హాసన్, గౌతమి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే మలయాళంలో 'దృశ్యం 3' రానుంది.

# సిన్సియర్ పోలీసాఫీసర్ కథ.. స్పిరిట్




'యానిమల్' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రభాస్ హీరోగా ఆయన 'స్పిరిట్' తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా సందీప్ వంగా దీని గురించి మాట్లాడారు.ఓ బాలీవుడ్ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన 'స్పిరిట్'పై స్పందించారు. 'ప్రస్తుతం నేను ప్రభాస్‌తో చేయనున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నాను. అందరూ అనుకుంటున్నట్లు ఇది హారర్ స్టోరీ కాదు. ఓ నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనంతరం 'యానిమల్ పార్క్'ను రూపొందిస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను' అని చెప్పారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి ఖాకీ దుస్తులు ధరించి, లాఠీ ఝుళిపించనున్నారు. గతంలో నిర్మాత ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఇందులో మునుపెన్నడూ చూడని ప్రభాస్‌ని చూస్తారని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంతో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రొమాంటిక్ హారర్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో ప్రభాస్ నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

# విశ్వంభర కోసం ప్రత్యేక సెట్



ఆటా పాటతో సందడిగా సాగుతోంది 'విశ్వంభర' చిత్రీకరణ. హైదరాబాద్ శివార్లలో తీర్చిదిద్దిన ప్రత్యేకమైన సెట్‌లో చిరంజీవితోపాటు, కొద్దిమంది తారాగణంపై ఓ పాటని తెరకెక్కిస్తున్నారు. శోభి నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర'. త్రిష కథానాయిక. యు.వి.క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇషాచావ్లా, సురభితోపాటు మరికొద్దిమంది భామలూ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫాంటసీ అడ్వంచర్ కథతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: ఛోటా కె.నాయుడు.

# తల్లిదండ్రులు కాబోతున్న రణ్‌వీర్-దీపిక



బాలీవుడ్‌లో బెస్ట్ కపుల్‌గా పేరున్న దీపికా-రణ్‌వీర్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులు కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. దీంతో సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో విడుదలైన 'రామ్ లీలా' కోసం దీపిక-రణ్‌వీర్ తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఈ సినిమా టైమ్‌లో దీపికతో ఆయనతో ప్రేమలో పడ్డారు. 2018, నవంబర్‌లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న ఈ క్యూట్ కపుల్ తమ ప్రేమను శాశ్వతమైన అనుబంధంగా మార్చుకున్నారు. ప్రతి సందర్భంలోనూ మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా మెరిసిపోతూ.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను తెలుపుతూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. 'రణ్‌వీర్‌కు, నాకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలతో మా కుటుంబాన్ని పరిపూర్ణం చేసుకోబోయే ఆ క్షణం కోసమే మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. చిన్నప్పట్నుంచి మా అమ్మానాన్నలు నన్ను ఎంతో క్రమశిక్షణతో, వినయంగా పెంచారు. రణ్‌వీర్ కూడా ఇలాంటి వాతావరణంలోనే పెరిగాడు. అందుకే మేమూ మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌తో సంబంధం లేకుండా సాధారణంగానే పెంచాలనుకుంటున్నాం. మంచి విలువల్ని నేర్పించాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఇటీవల వీళ్లిద్దరూ 'కాఫీ విత్ కరణ్ సీజన్ 8'లో పాల్గొన్నారు. వాళ్ల పెళ్లికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డిస్నీహాట్‌స్టార్ వేదికగా ప్రసారమైన ఆ ఎపిసోడ్‌లోనే తొలిసారి వీరి పెళ్లి వీడియో బయటకు వచ్చింది.

# బజరంగీ భాయిజాన్ కథను తిరస్కరించిన రాజమౌళి



బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ నటించిన సూపర్‌హిట్ చిత్రం 'బజరంగీ భాయిజాన్' భారీ విజయాన్ని నమోదు చేసుకున్న సంతగతి తెలిసిందే. కబీర్ ఖాన్ దర్శకత్వంలో 2015లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. పాకిస్తాన్‌కు చెందిన ఓ మూగ, చెవిటి చిన్నారిని.. తన స్వదేశానికి చేర్చడానికి భారతదేశానికి చెందిన యువకుడు చేసే సాహస యాత్రే ఈ సినిమా. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజమౌళి తిరస్కరించడానికి గల కారణాన్ని సినీ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ తెలిపారు. 'నేను బజరంగీ భాయిజాన్ స్క్రిప్ట్ మొదట రాజమౌళికే వివరించాను. స్టోరీ వింటూ అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ కథను నువ్వు తెరకెక్కిస్తావా? లేదా వేరే ఎవరికైనా దీనిని ఇచ్చేయనా? అని అడిగాను. మౌళి దానిని మరొకరికి ఇవ్వమని చెప్పాడు. సినిమా విడుదలైన తర్వాత తను నా దగ్గరకి వచ్చి 'మీరు సరైన సమయంలో నన్ను అడిగివుంటే నేనే చేసేవాణ్ణి. బాహుబలి ÷-లకైమాక్స్ షూటింగ్ ఒత్తిడిలో ఉన్నప్పుడు వచ్చి అడిగారు. దాంతో నేను చేయలేనని చెప్పాను. అదే మీరు ఓ పది రోజులు ముందుగాని, తర్వాతగాని అడిగి ఉంటే చేస్తాననే చెప్పేవాడిని' అన్నాడు. రాజమౌళి సల్మాన్‌ఖాన్‌తో సినిమా చేస్తాడా అన్నది చెప్పలేము. కానీ మంచి స్క్రిప్ట్ ఉంటే అతను ఏం చేస్తాడో చూడటం ఓ అద్భుతమే అని విజయేంద్రప్రసాద్ వెల్లడించారు. బజరంగీ భాయిజాన్ విడుదలై తొమ్మిది సంవత్సరాలు అవుతుంది. ఇటీవల ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు.' కథ మొదటి భాగం నుంచి మరో 8 సంవత్సరాల గతంతో ముడిపడి ఉంటుంది. బజరంగీ భాయిజాన్ వంటి మంచి హిట్ ఇస్తుందని ఆశిస్తున్నాను' అన్నారు విజయేంద్రప్రసాద్.

# పచ్చదనం మాటున పర్యావరణ హాని

## కాటేస్తున్న కాంబ్రేటేసి





- సకల రోగాలకు కారణం.
- పట్నం నుండి పల్లె వరకు వ్యాప్తి
- నిషేధించిన మొక్కపై ప్రేమ ఏలా.?
- తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోని నిషేధించాలి
- రాష్టంలో విచ్చలవిడిగా నాటారు
- ప్రకృతి, పర్యావరణ ప్రేమికుల డిమాండ్

(పూనెం ప్రదీప్ కుమార్- ప్రశ్న న్యూస్ బ్యూరో)

కాంబ్రేటేసి జాతికి చెందిన ఈ కోనో కార్పస్ మొక్క ఎందుకు పనికిరానిది. ఈ చెట్టు ఆకులను ఏ జీవరాసులు కూడా ఆహారంగా తీసుకొనలేవు. పక్షులు ఈ చెట్టుపై వాలవు. కీటకాలు దీని దరి చేరవు. చివరకు దీని నీడన గడ్డి కూడా పుట్టదు. ఈ చెట్టు వలన భూగర్భ జలాలు అడుగంటుకు పోతాయి. భూమిలోపల ఈ చెట్టు వేర్లకు అడ్డువచ్చే ఎటువంటి పైపులైన్లను కూడా ఈ మొక్క వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ చీల్చుకొని, చొచ్చుకుని వెళుతుంది. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ముందు చూపు లేకుండా ఈ మొక్కలను విస్తృతంగా నాటింది. ఈ విషపు మొక్క తెలంగాణ రాష్ట్రంలోని పట్టణం మొదలుకొని ప్రతి పల్లెలో నాటబడింది. ముందు వెనక ఆలోచించకుండా తీసుకున్న నిర్ణయంతో ఈ చెట్టు వలన జరిగే తీవ్ర అనర్థాలను పరిగణలోకి తీసుకోకుండా అటవీ శాఖ అధికారులను కానీ, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు స్వీకరించకుండా గత ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయం ఎంత అవివేకమో స్పష్టమవుతుంది. 2017 వ సంవత్సరం నుండి కోనో కార్పస్ మొక్కలు నాటడం మొదలు పెట్టారు . అవి ఇప్పుడు పెద్ద వృక్షాలుగా మారి జీవరాసికే ప్రమాదకరంగా తయారైంది. ఈ మధ్యకాలంలో అనేకమంది గుండె జబ్బులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మవ్యాధులు, కంటి చూపు మందగిల్లడం లాంటి అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనని ఆకస్మిక మరణాలు ఈ మధ్యకాలంలోనే సంభవించాయని అనేక గణాంకాలు తేట తెల్లం చేస్తున్నాయి. కరోనా వచ్చిన తర్వాత నుండి వ్యాక్సినేషన్ వలన ఇటువంటి ప్రమాదకరమైన మరణాలు సంభవిస్తున్నాయని అందరూ భావిస్తున్నారు. అది నిజమో లేక కోనో కార్పస్ మొక్క యొక్క ప్రభావమో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికే ఈ చెట్ల వద్ద పని చేసేవారు, నివసించేవారికి కొన్ని శ్వాసకోశ సమస్యలు తలెత్తుతునట్లు తెలుస్తుంది. కొంతమందికి శ్వాస పీల్చుకోవడం కష్టమవుతుంటే, మరి కొంత మందికి చర్మ వ్యాధులు వస్తున్నట్లుగా వినికిడి. వాస్తవానికి ఇవి దేని వలన వస్తున్నాయో తెలియక అనేకమంది మానసికంగా, శారీరకంగా బాధ పడుతున్నారు. సంబంధిత అధికారులు కనీసం గూగులమ్మని అడిగిన ఈ మొక్క వలన జరిగే అనర్థాలు, సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంది. వ్యాధికి కారణాలు తెలియక వ్యాధి బారిన పడిన వారు, ఆ కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేధన పడుతున్నారు. మొక్కే కదా అని నాటడం గొప్పకాదు.. ఆ మొక్క వల్లన కలిగే ప్రయోజనం ఏమిటో తెలుసుకొని పెంచడం గొప్ప. ప్రపంచంలోని పలు దేశాలు ఈ మొక్కలను నిషేధించిన విషయం మన అధికారులకు గత ప్రభుత్వ పెద్దలకు తెలియకపోవడం వారి విజ్ఞత ఏపాటిదో తెలుస్తుంది. గతంలో రోడ్డుకు ఇరువైపులా భారీ వృక్షాలు ఉండేవి. రద్దీ పెరగటం దృష్ట్యా భారీ వృక్షాలను తొలగించడం అవసరమైనప్పటికీ ప్రకృతి ప్రేమికులను ఆ వృక్షాల తొలగింపు కలచివేసింది. అదేవిధంగా పర్యావరణ ప్రేమికుల నుంచి భారీ స్థాయిలో విమర్శలు రావడంతో పాలకులు, అధికారుల నిర్ణయాలలో మార్పు వచ్చింది. సెంట్రల్ లైటింగ్ అనే కోణంలో రోడ్డు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేస్తూ తేలికపాటి మొక్కలను పెంచడం ప్రారంభించారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా సైతం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని భారీ వృక్షాలకు బదులుగా తేలికపాటి మొక్కలను పెంచడం ప్రారంభించారు. ఈ మొక్కల ఎదుగుదలను బట్టి నిరంతర పర్యవేక్షణలో మొక్కలను కటింగ్ చేస్తూ అందంగా సుందరీకరణ చేపడుతున్నారు. కానీ ప్రపంచంలో పలు అగ్రదేశాలు నిషేధించిన మొక్కలను మన దగ్గర పెంచడం ప్రశ్నార్థకంగా మారింది. పచ్చని చెట్టు చల్లటి గాలిని, చక్కటి నీడను, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇచ్చేందుకు, మనుషులకు జంతువులకు ఉపయోగపడే ఫల సాయాన్ని అందించే మొక్కలను పెంచితే జీవరాశులకు మేలు చేసిన విధంగా ఉండేది. ఎవరికి ఉపయోగపడని చెట్లు రోడ్డుకి ఇరువైపులా నాటి హరితహారం పేరుతో మొక్కల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ అవసరం లేని మొక్కలు నాటడం జరిగింది. పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అంటూ పలుచోట్ల చెట్ల పెంపకాన్ని, వాటి అవసరాన్ని ఉదాహరిస్తూ ప్రచారం నిర్వహించారు. తులసి చెట్టు పచ్చనిదే, తుమ్మచెట్టు పచ్చనిదే కానీ తులసి చెట్టుని ఇంట్లో పెట్టి పూజించుకుంటారు. అవసరమైతే తులసి ఆకులను ఆరోగ్య సంరక్షణగా ఉపయోగించుకుంటారు. తుమ్మ చెట్టుని ఇంట్లో పెంచుకోము, ఆరోగ్యానికి పని చేయదు. అలాంటప్పుడు ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిషేధించిన చెట్లను పెంచడంలో ఆంతర్యం అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ చెట్టు వలన కలిగే లాభాలు ఏమిటో, నష్టాలు ఏమిటో తెలుసుకుంటూనే అసలు ఈ చెట్టు వలన ఉపయోగం ఉందా లేదా తెలుసుకొని ముందుకు వెళితే ప్రయోజనాలు ఉంటాయి.

రాష్ట్రవ్యాప్తంగా ఈ మొక్కలు కేవలం రోడ్డు మధ్యలో డివైడర్ల వద్ద, రోడ్లకు ఇరువైపులా మాత్రమే కనిపిస్తాయి. ఈ మొక్కలకు విలువ ఉంటే కనీసం మొక్కల ప్రేమికులు వాళ్ళ ఇండ్లలో పెంచుకునేవారు కానీ ఇలా ఇండ్లలో పెంచుకోవడం అనేది ఎక్కడ కనిపించలేదు. దీనిని బట్టి ఈ మొక్కలు ఎంత ఉపయోగకరమైనవో అర్థమవుతుంది. తాజా అధ్యయనాల నేపథ్యంలో జరగబోయే అనర్థాలను దృష్టిలో పెట్టుకొని వీటిని తొలగించాలని పర్యావరణవేత్తలు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.

## మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి

### - భారత్ ఎర్త్ మూవర్స్‌కు భట్టి ఆఫర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డితే..అవసరమైన భూమి, ఇతర వనరులు, సహకారం ప్రభుత్వ పక్షాన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సచివాలయంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందంతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కంపెనీ బేస్ ఎక్కడ, ఏ ఏ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తులు సృష్టిస్తుందో అడిగి తెలుసుకున్నారు. మెట్రో రైల్ కోచ్ లు, రక్షణ, మైన్స్ వంటి రంగాల్లో తమ కంపెనీ పని చేస్తుందని సీఎండీ శంతను రాయ్ డిప్యూటీ సీఎం వివరించారు. బెంగళూరు కేంద్రంగా తమ కంపెనీ పని చేస్తుందని, రక్షణ రంగానికి సంబంధించి కేరళ రాష్ట్రంలోని పాలక్కడ్‌లో, సింగరేణిలో ఎర్త్ మూవర్స్ రంగాల్లో పనిచేస్తున్నట్టు వివరించారు. హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం ఉన్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున తాము రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్టు తెలిపారు. మెట్రో కోచ్ ఫ్యాక్టరీల తయారీలో ఇతర కంపెనీలకు ఉన్న తేడా ఏంటి? ధరలు, నాణ్యత వంటి అంశాల్లో మీకు ఉన్న ప్రత్యేకత ఏంటో కంపెనీ లెటర్ పై వివరించాలని తెలిపారు.సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిప కంపెనీ మెట్రో కోచ్ నమూనాను కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందం డిప్యూటీ సీఎంకు అందజేసింది.

## రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం

### - మోస్ట్ పవర్ ఫుల్ ఇండియన్స్ జాబితాలో 39వ స్థానం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర రాజకీయాల్లో డైనమిక్ లీడర్‌గా పేరు తెచ్చుకుని అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని దక్కించుకున్న రేవంత్ రెడ్డికి ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు లభించింది. అయితే త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేషనల్ మీడియా సంస్థ ఇండియన్ ఎక్స్ ప్రెస్ దేశంలోని 100 మంది మోస్ట్ పవర్ ఫుల్ ఇండియన్స్ జాబితాను విడుదల చేసింది. కాగా ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా ఉడటం విశేషం. అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితాలో మొదటి 5 స్థానాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, కేంద్ర మంత్రి జయశంకర్ ఉన్నారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 39వ స్థానంలో ఉండగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం 56వ స్థానంలో ఉన్నారు. అయితే రేవంత్ రెడ్డి కంటే జగన్ 15 స్థానాల వెనుక ఉండటం గమనార్హం.ఇదిలా ఉంటే కింగ్ కోహ్లీ (38వ స్థానం) కంటే రేవంత్ రెడ్డి ఒక్కస్థానం వెనుక ఉన్నారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ 16 స్థానంలో ఉండగా సోనియా గాంధీ 29, మల్లిఖార్జున ఖర్గే 36, ప్రియాంక గాంధీ 62 స్థానాల్లో ఉన్నారు. మమతా బెనర్జీ రాహుల్ గాంధీ కంటే ఒక స్థానం ముందు అంటే 15 స్థానంలో ఉన్నారు. మరోవైపు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని పదో స్థానంలో ఉంటే రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ 11 స్థానంలో ఉన్నారు. నితూ అంబానీ 26 స్థానంలో ఉన్నారు. మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా 43 స్థానంలో ఉన్నారు. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ 17వ స్థానంలో ఉన్నారు. ఇక మహేంద్ర సింగ్ దోని 58, రోహిత్ శర్మ 68, అసదుద్దీన్ ఓవైసీ 78, అలియా భట్ 79, దీపికా పదుకోణ్ 87, అమితాబ్ బచ్చన్ 99 స్థానంలో ఉండగా 100వ స్థానంలో రెజ్లర్ వినేష్ ఫోగట్ ఉన్నారు.

# బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాల జోరు

- స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతోనేనా.?
- అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించుతున్న ప్రముఖ పార్టీ లీడర్
- అక్రమ నిర్మాణం ప్రోత్సహిస్తున్న చైన్ మెన్ లింగం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతకు వెనకాడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు





ఓల్డ్ బోయినపల్లి (ప్రశ్న న్యూస్) హస్మత్ పేట చెరువు కట్ట కు అనుకుని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కడుతున్న అక్రమ నిర్మాణాన్ని అధికారులు తూతూ మంత్రంగా కులగొట్టిన చేతులు దులుపుకున్నారని సానిక్ ఆరోపిస్తున్నారు. అధికారుల బాధ్యతారాహిత్యంతో మళ్ళీ నిర్మాణం చేపడుతున్నరని ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడి అండ తో దర్జాగా నిర్మాణం చేపడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు కట్ట కింద షికం భూమి ఉన్న విషయం అందరికీ తెలిసిందే కానీ ఈ అక్రమ నిర్మాణం పూర్తిగా ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్నారని భవిష్యత్తులో చెరువు కట్ట ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడి అండ తో మళ్ళీ యదేచ్ఛగా నిర్మాణ కొనసాగిస్తున్నారని అవినీతి అక్రమాలు చేయడానికి రాజకీయ నాయకులు ముందుంటున్నారని స్థానికులు మండి పడుతున్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళ్తామని ప్రజలు బహిరంగంగానే చెబుతున్న అధికారులు మాత్రం స్పందన లేకపోవడం విడ్డూరం. అక్రమ నిర్మాణదారుడికి అంజయ్య నగర్ లో అనేకం ఇండ్లు అక్రమంగా ఉన్నట్లు వాటిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడం నిర్మాణం చేపట్టి అమ్ముకొని అక్రమంగా సంపాదించుకోవడం పరిపాటిగా మారిందని వీటికి అండగా రాజకీయ నాయకులను వాడుకుంటున్నారని చిల్లర డబ్బులకు ఆశపడి రాజకీయ నాయకులు ప్రభుత్వా నియమ నిబంధనలను గాలికి వదిలేయడంతో పాటు అక్రమార్కులకు తోడుగా ఉండడం సిగ్గుచేటుగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడానికి వచ్చినప్పుడు అధికారులను సిబ్బందిని బండ బూతులు తిట్టిన అక్రమ నిర్మాణదారుడు పై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమాలు చేసిన వాళ్లే అధికారులను తిట్టడం ఎంతవరకు సమంజసం అని అధికారులు కేసులు నమోదు చేయకుండా మౌనంగా ఉండడం వెనుక ఆర్థిక లావాదేవిలే కారణమా అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

దీని వెనకాల ఉన్న వ్యక్తి ఎవరు అధికారులను తిట్టిన ఎందుకు మౌనంగా ఉంటున్నారు అనేది అందరిలో ప్రశ్నార్థకంగా మారింది. ఇది ఇలా ఉండగా ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కు జిహెచ్ఎంసి చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న లింగం తన చేతివాటాన్ని చూపిస్తున్నారని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంలో ఆయన ముందున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు బఫర్ జోన్ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన మూర్ఖం

## పూనెం ప్రదీప్ కుమార్

- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం
- అవగాహన లేని అధికారులతో తుగ్లక్ నిబంధనలు



కొత్తగూడెం( ప్రశ్న న్యూస్ ) విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రాలకు అనుమతించమనే నిబంధన పట్ల ప్రభుత్వం, అధికారులు మరోసారి ఆలోచించంచాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక్క నిమిషం ఆలస్యం లేకుండా ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు, సిబ్బంది తమ తమ కార్యాలయాలకు విధులకు ఒక్క నిమిషం కూడా ఆలస్యం లేకుండా వస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మొన్నటికి మొన్న సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీలలో ప్రభుత్వ అధికారుల, ఉద్యోగస్తుల డొల్లతనం బయటపడిందని, ఒక్క నిమిషం ఆలస్యమైతే ప్రభుత్వ అధికారులను, ఉద్యోగస్తులను ఎందుకు సస్పెండ్ చేయరని ఆయన అన్నారు . ప్రభుత్వ ఆసుపత్రులలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రోగులను చూడవలసిన డాక్టర్లు మొత్తంలో గంటసేపు మాత్రమే ఆసుపత్రిలో ఉంటే వారిపై ఒక్క నిమిషం ఆలస్యం అనే నిబంధన వర్తించదా అని అన్నారు. ఒక్క నిమిషం అసెంబ్లీ, పార్లమెంటు సమావేశాలకు లేటుగా వస్తే వారిని ఎందుకు సస్పెండ్ చేయరని, ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు ఈ ఒక్క నిమిషం ఆలస్యం అనే నిబంధన వీరికి వర్తించదా అన్నారు. చట్టాలు ప్రజల సౌలభ్యం కోసం, వారి అభివృద్ధి కోసం ఉపయోగపడాలే కానీ ఇలా ఒక్క నిమిషం ఆలస్యం వచ్చిన పంపించమనే నిబంధన పెట్టి విద్యార్థుల, అభ్యర్థుల ప్రాణాలు తీసుకునేందుకుదు కాదనేది, మనస్థాపం చెంది ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులకు అభ్యర్థుల తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్తారని ఆయన అన్నారు. పాలకులకు ఒక న్యాయం, పాలితులకు ఒక న్యాయం ఉండకూడదని, రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి ఒకే రకమైన హక్కులు ఉంటాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించాలేని, ఒక్క నిమిషం ఆలస్యం అనే నిబంధన తక్షణమే ఎత్తివేయాన్నారు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలని కోరుతున్నానని ఆయన అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588